
# శిలలో స్పందన

ఎమ్.డి. సౌజన్య



కారు చీకట్లో కాళరాత్రి తారకలా మెరిసిపోతోంది, ఔటరులోని ఎర్ర సిగ్నలు లైట్!

అంత వరకూ పరుగులు పరుగులతో వచ్చిన హౌరా ఎక్స్‌ప్రెస్, ఆ ఎర్ర సిగ్నలును చూసి, పరిగి అలసట చూపిన లేగ దూడలా వొక్కసారి భయపడినట్టు అరచి, చివాట్లు తిన్నట్టు ఆగిపోయింది!

పాత సామానులతో కిక్కిరిసిపోయి కిట కిటలాడుతున్న పెద్దగదిలా వుంది, చివరి జనరల్ కంపార్ట్‌మెంట్!

రైలు పెద్దకుదుపుతో ఆగటంతో, అంతవరకు జోగుతున్నట్టు నిద్రనటిస్తున్న జోగులు, తను చేయాలసిన పని మరోసారి గుర్తుచేసుకున్నాడు!

'ఛీ ఛీ ఎప్పుడూ లేనంత రద్దీగా వుంది— కంపార్ట్‌మెంట్! నాది మోపే సందుకూడా లేదు... ... ఇక నా పని సానుకూలమయ్యేదెక్కడ!? ఇవాళ్టికి యీ బండిలో ... ... అంతే సంగతి!'' అనుకున్నాడు జోగులు విస్ఫోటంగా నిరాశ ... నిస్పృహ, పరిసరాలలో అవహిస్తుండగ.

జోగుల్ని చూస్తే ఎవరూ అనుమానించరు!

మాసిన పెద్దనిలువు బొట్టు, చివరి గడ్డం, మెడక్రిందకు వ్రేలాడే కురులు, ఆపాదమస్తం కాషాయాలు, చేతిలో కమండలంతో నిజమైన సాధువుల దృష్టిని ఆకర్షించటానికి "జై! కృష్ణ పరమాత్మ! ...జై ... కృష్ణ పరమాత్మ!" అంటుంటాడు.

దీనికి తోడు మోచేతి వరకూ విరిగిన కుడిచేయి కదుపుతూ దీనంగా, జాలిగా, హృదయం గ్రవించేట్టు "జై కృష్ణ పరమాత్మా! జై కృష్ణ పరమాత్మా!" అంటూ దానం అడుగుతాడు.

సాధువని, పైగా అవిటి వాడని చాలా మంది తమకు తోచింది అతని కమండలంలో వడేస్తారు.

ఆ రోజు జోగులు రైలు పెట్టెలో దిక్కటానికి ఎక్కడ ప్రయత్నించినా— యీగల్లా ముసిరి వున్న కంపార్ట్‌మెంట్ లోకి ఎవరూ ఎక్కనివ్వ లేదు!

"తోపులాకొచ్చే వందే లేదు! ఇంకా మనెక్కి అడుక్కునేదెక్కడ?" — అని కొందరంటే, "టిక్కెట్టున్నవాళ్ళకే గతి లేదు! ఇక బైరాగి ఎక్కేదెక్కడ?" అని కొందరు వ్యంగ్యంగా అన్నారు.

ఇలాంటి చీదరింపులు, ఛీత్కారాలు జోగులుకు అలవాటే!

అయినా సరే ఇలాంటి మనుషుల మధ్యే నూటికి కోటికి, గంజాయి వనంలో తులసి మొక్కలా— "పాపం అవిటి సాధువు! నిట్నాగో కాస్త స్థలమివ్వండి!" అనే పుణ్యాత్ములూ వుంటారు.

ఆ రోజు జోగుల పరిస్థితి అలానే అయ్యింది!

మొదట— దడికట్టినట్టు దట్టంగా నర్కాప్ చేస్తున్నట్టు తలుపు ప్రక్కన వ్రేలాడుతున్న జనం జోగుల్ని చూసి జాలి పడలేదు.

ఇక అప్పూటి తను ఆ ట్రెయిను ఎక్కే వీలే లేదు అనుకుంటున్న జోగుల మీద జాలి పడ్డ ముసలి ముత్తయిదువు, దాదాపు అందరితో పోట్లాడి, కొందరిని నెట్టి, మరి కొందరిని కసురుకుని, "అవిటి సాధువుని రానివ్వండి బాబా!" అంటూ చేయూతనిచ్చి లోపలికి వచ్చే వీలు కల్పించింది.

"దండాలమ్మా! ఈ వేళ నువ్వు పుణ్యం గట్టుకోకపోతే..." అంటూ జోగులు తన

డా॥ పి.వి.కె. రావ్ B. A.,

వైద్యవిద్వాన్. వైద్యాచార్య, సెక్స్‌స్పెషలిస్ట్.



వివాహము చేయబోవు లేదా వివాహమైన వారికి సంతానము లేకపోవుట, స్వప్న ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్ర స్కలనములకు ఆయుర్వేద చికిత్స.

పోస్టు ద్వారా చికిత్స కలదు

రావ్స్ క్లినిక్,

టి. బి. రోడ్, తెనాలి.

ఫోన్ : 700 — 1010



సినిమా తారలు

నేటిమేటి సినీతారలు శ్రీదేవి,సుజాత,జయసుధ,జయప్రదలఫోటోలసెట్టు కావాలంటే 5రూ.లు. కేవలం ఒకఫోటో కావాలంటే రూపాయిన్నర. పాత కొత్త సినీతారలు,దర్శకుల రచయితల, నిర్మాణసంస్థల అడ్రసులు. ఫోన్‌నెంబర్లుగలపుస్తకంకావాలంటే2రూ.లు క్రిందిఅడ్రసుకు మనిఆర్డరుచేయండి.

వై. కె. మూర్తి,

దాసరి వారి వీధి విజయవాడ 2

Suvarna



ఫోన్ 76369

మికో-మిక్స్

మీవద్ద వుంటే మరో హస్తద్వయాన్ని మీరు పొందివున్నట్టే



nirmala

ఆడియోవిజన్

ప్రకాశం రోడ్ * విజయవాడ-2.


# శిలలో స్పందన

కృతజ్ఞతలు తెలుపుకున్నాడు. తనను లోపలికి రప్పించిన ముసలి ముత్తయిదువు ముఖం చూశాడు, జోగులు.

నీరటి కుంకుమ బొట్టుతో, నెరసిన తెల్లటి తలతో, తెల్లటి ఖద్దరు చీర రవికతో. ఒక పెద్ద ట్రంకు పెట్టె ఒక మూలగా పెట్టుకుని "ఇక్కడ కూర్చో బాబూ!" అంది, ఆప్యాయత ఉట్టిపడేట్టు.

ఆ ముసలమ్మను చూస్తూనే, మా అమ్మ బ్రతికుంటే అచ్చం యిలాగే వుండేది ...కాబోలు! అనుకున్నాడు జోగులు.

ఆ మాటల్లో ఎంత ఆత్మీయత, ఎంత ఆప్యాయత, ఎంత ఆర్ద్రత!

ఆ పలకరింపులో ఎంత చల్లదనం! ఎంత లాలింపు! ఏదో యాంత్రికంగా జోగులు సమాధానం చెప్పాడు!

ఎందుకో మొదటిసారి జీవితంలో తను అబద్ధం చెబుతున్నట్టు జోగులు, నేరస్థుడిలా బాధపడ్డాడు!

అలవాటు పడ్డ అతని కళ్ళు, అతని పని ఎక్కడ సానుకూల మవుతుందోనని వెదుకుతూ చూస్తున్నాయ్!

ఇంతలో ముసలి ముత్తయిదువు 'కూర్చో బాబూ! నీ తల్లిలాంటిదాన్ని!' అంటూ తను జరిగి జోగులికి కూర్చునే స్థలమిచ్చింది, ట్రంకు పెట్టె మీద.

జోగులు, ఆ ముసలమ్మ ప్రక్కనే, ఆమె పెద్ద ట్రంకు పెట్టె మీదే ఇబ్బందిగా సర్దుకుని కూర్చున్నాడు.

క్రమేపీ యిద్దరి మధ్యా సంభాషణ ప్రారంభమయింది.

"పాపం... కాలూ చెయ్యీ సరిగా వుంటేనే యీరోజుల్లో గడవటం అంతంత మాత్రం! ఎలా జరిగింది బాబూ!?" అడిగింది ముసలమ్మ జోగులు కుంటి చేతిని ఉద్దేశించి.

ఇలాంటి ప్రశ్న యీ పదిహేన్నేళ్ళల్లో చాలా మంది అడిగారు! వాళ్ళ సానుభూతి కోసం... అందమైన అబద్ధాలు, చిలవలు పలవలు చేర్చి అనేక విధాలుగా— అడిగిన వాళ్ళ సానుభూతి లభించేట్టు కళ్ళనీళ్ళు పెట్టుకుంటూ చెప్పేవాడు, జోగులు.

కాని మొదటి సారి— ఆ ముసలి ముత్తయిదువుకు నిజం చెబుదామనిపించింది జోగులుకు!

కాని... ఆ... నిజం... ఆ నిజం... ఎలా చెబుతాడు...!! ఆ నిజం... తెలిస్తే... ఆ నిజం... తెలిస్తే...! ?

* * *

అప్పట్లో... జోగులు పేరు... జోగారావు! ఇంట్లో అలిగి చిన్న వయసులోనే మిలిటరీలో చేరాడు జోగారావు.

డెహ్రాడూన్ మిలిటరీకంటోన్మెంట్‌లో వుండే జోగారావుకు మొదట్లో మిలిటరీ క్రమశిక్షణ, అలవాట్లు, నియమాలు కష్టంగా వున్నా— క్రమేపీ అలవాటు పడిపోయాడు. మిలిటరీలో వున్నట్టు అతను ఏ రోజూ తల్లిదండ్రులకు కనీసం ఉత్తరం కూడా వ్రాయలేదు. మెల్లిగా ట్రక్ డ్రైవింగ్ నేర్చుకుని, మిలిటరీ స్టోర్సుకు సంబంధించిన ట్రక్కును నడిపే పనిని అలవాటు చేసుకున్నాడు.

ఇలా నిత్యకల్యాణం పచ్చతోరణంగా జీవితం సాఫీగా సాగిపోతే ఏలా ఉండేదో... అకస్మాత్తుగా పులి మీద పుట్రలా లడక్ ప్రాంతంలో చైనా సేనలు భారత భూభాగం మీదకు వచ్చి పడుతున్నట్టు వార్తలు అందసాగాయి.

అంతవరకూ ఎంతో ప్రశాంతంగా వున్న డెహ్రాడూన్ ప్రాంతంలో కలవరం బయలుదేరింది!

ఎక్కడ చూసినా యుద్ధవార్తలే! ఏనోట విన్నా యుద్ధానికి సంబంధించిన చర్చలే! కొందరు పైకి ధైర్యవచనాలు పలుకుతున్నా ఎక్కువ మంది ముఖాల్లో భయం స్పష్టంగా కనిపిస్తోంది.

'ఇక మన బెటాలియన్స్ లడక్ ప్రాంతానికి బయలుదేరమని వార్తలు రావచ్చు త్వరలో!' ఒక మేజరు మరో మేజరుతో మిలిటరీ స్టోర్‌లో అనుకుంటుండగా విన్నాడు జోగారావు.

జోగారావు ఆత్రాయకంగా ఒక సుబేదార్‌నిక్కడికి అడిగాడు, "యుద్ధరంగానికి ... ... నా లాటి ట్రక్ డ్రైవర్లు వెళ్ళవలసి వుంటుందా— సాబ్? అని.

"ఆర్మీకి ఆహారం సరఫరా సకాలంలో అందజేయటానికి అందరికంటే ముందుగా యుద్ధప్రాంతానికి వెళ్ళవలసింది మీరే?" చెప్పాడు సుబేదార్ నవ్వుతూ.

ఆ సుబేదార్ ముఖం ఎందుకనో జోగారావుకు చాలా భయంకరంగా, వికృతంగా కనిపించింది.

ఆ వెనకాలే... ఎన్నో అర్థాలు... "పిరికి వాడా!?" అనే వెక్కిరింపు ధ్వనించాయి జోగారావుకి.

యుద్ధ రంగానికి వెళ్ళటమంటే మృత్యు ముఖంలోకి వెళ్ళటమే!

"పెళ్ళి పెటాకులు కాలేదు. జీవితంలో అనుభవించిందీ... ఆనందించిందీ ఏం లేదు. అయితే అప్పుడే నేను మృత్యు ముఖంలోకి పోవటమా? అప్పుడే నాకు నూరేళ్ళు నిండటమా?" అనుకున్నాడు జోగారావు బాధగా.

ఆ క్షణం నుంచే అతనికి మిలటరీ అన్నా మిలటరీ జీవితమన్నా భయం! ఏ క్షణాన యుద్ధ ప్రాంతానికి బయలుదేరమని వర్తమానం వస్తుందోనన్న దిగులు పట్టుకుంది!

"అసలు శత్రు విమానాలు పైనుంచి బాంబులు వేసేది యుద్ధరంగానికి ఆహార పదార్థాలు సరఫరా చేసే— లారీలమీద— ట్రక్కులమీదే!" అన్నమాట గుర్తు చేసుకుంటేనే గుండెల్లో గుబులుపుట్టి ఒళ్ళంతా చెమటలు పడుతుంది జోగారావుకి.

అనుకున్నట్లుగానే, జోగారావుకి మిలటరీ ట్రక్కులో పాలపొడి డబ్బాలు వేసుకుని బయలుదేరి లడఖ్ ప్రాంతానికి చేరమని ఆర్డర్సు వచ్చాయి.

అంతే! జోగారావు ప్రాణాలు పైనే పోయాయి. ట్రక్‌తో బయలుదేరుతూనే జోగారావు తను చేయవలసినదేమిటో నిర్ణయించుకున్నాడు.

రాత్రి డెహరాడూన్ నుంచి ట్రక్‌లో బయలుదేరగానే తనతో పాటు ఉండే సుబేదార్ సింగ్‌కు చెప్పాడు "భయ్యా! రాత్రివచ్చేంత వరకు నేను డ్రైవ్ చేస్తాను... ట్రక్! అంతవరకు నువ్వు నిద్రపో...!! తరువాత... నిద్రపోవటం నా వంతు... డ్రైవింగ్ నీ వంతు!" అంటూ.

ట్రక్ కొంత దూరం పోయి డెహ్రాడూన్ ఊరు బయటకు వస్తూండగా ఎవరో "ఆపండి... ట్రక్... ఆపండి!" అంటున్నట్లు చెయ్యి ఊపుతూ ట్రక్‌ను ఆపించాడు.

"సింగాల్‌కోట్ క్యాంప్‌కి రిపోర్టు చేయాలి! నేనూ మీ ట్రక్‌లో వస్తాను!" అన్నాడా మనిషి, హిందీలో.

వెతకబోయిన తీగ కాలికి తగిలినట్లనిపించింది జోగారావుకు.

"ఆయియే! ఆయియే!" అంటూ ఆప్యాయంగా ఆహ్వానించి, కేబిన్‌లో తన ప్రక్కనే కూర్చోబెట్టుకున్నాడు జోగారావు. మాటల సందర్భంలో అతనూ ఆంధ్రుడనే తెలిసింది. ఇద్దరూ సంతోషంగా మాతృ భాషలో మాట్లాడుకున్నారు.

"ఈ యేడే ఇంకో నెలలో రిటైర్ అయ్యేవాణ్ణి...!! తమాషాగా యుద్ధం వచ్చింది! మాతృదేశ సంరక్షణ కోసం యుద్ధ రంగంలో పోరాటం సాగించటం కంటే సంతోషదాయకమైన పని ఏముంటుంది ఒక సిపాయికి?" అన్నాడతను గర్వంగా.

ఆ మాటలంటున్నప్పుడు అతని మాటల్లో ధ్వనించిన ఆత్మ విశ్వాసం, సిపాయిగా అతనికున్న కృతజ్ఞతా భావం, అతని ధ్యేయం జోగారావుని విచలితుణ్ణి చేసినయ్!

"ఇంత మంచి మనిషిని... తను... స్వార్థంతో...!" అనుకున్నాడు జోగారావు బాధగా.

చివరికి స్వార్థమే జయించింది!

మాటల మధ్యలో జోగారావు ఆ వ్యక్తి పేరు విశ్వమని తెలుసుకున్నాడు. అతనికి గంజాయి కలిపి తను తాగటానికి చుట్టుకున్న చుట్టముక్క ఇచ్చాడు. ఇద్దరూ పిచ్చాపాటీ చాలా ప్రొద్దుపోయే వరకూ మాట్లాడుకున్నారు.

విశ్వం ఎప్పుడు నిద్రలోకి జారుకున్నాడో గురక వినిపించటంతో మెల్లగా జోగారావు తన కార్యక్రమంలోకి దిగాడు.


ముందుగా అతని చొక్కాకి భుజంమీద ఉండే ఇత్తడి నంబరు మెల్లగా తీసి తన భుజానికి తగిలించుకొని, తన నంబరు అతనికి తగిలించాడు.

నిటారుగా వున్న దిబ్బమీదికి ట్రక్ ఎక్కి దిగుతుండగా, ట్రక్ సరాసరి వెళ్ళి లోతుగా వున్న లోయలో పడేట్టుగా స్టీరింగ్ త్రిప్పి ఆ మరుక్షణం బయటికి దూకాడు జోగారావు. అయితే అతను దురదృష్టవశాత్తు అతను మూటలా పెద్ద బండ రాయి మీద పడటంతో, అతని కుడిచెయ్యి కొంత భాగం విరిగిపోయింది. అంత బాధలోనూ— విశ్వం తన బదులుగా చనిపోవటం అతనికెంతో ఊరట కలిగించింది. తరువాత తను చేసిన నేరాన్ని కప్పిపుచ్చటానికి తను జోగులుగా సాధువు రూపంలో కొత్త అవతారమెత్తవలసి వచ్చింది, జోగారావు.

వజ్జయిపోయిన కుడిచెయ్యి మోచేతి వరకు తీసివేయటంతో జోగులెలాగో బతికి బ్రతికాడు.

ఆ తరువాతే అతని బ్రతుకు దుర్భరమైంది. కుడిచెయ్యి లేకపోవటంతో అతను ఏ పని చేయ్యలేక తన పొట్ట తను పోసుకోలేనని అర్థం చేసుకున్నాడు. చివరికి మరో మార్గం లేక ఇలా సాధువులా క్షేత్రంలో భిక్షాటన ప్రారంభించాడు.

అప్పుడే తెలుసుకున్నాడు, అలా సంపాదించిన సంపాదన అసుబసుగా ఆకలికి అడ్డం వేయటానికి తప్ప పర[illegible]లకి పనికిరాదని.



తినరికి మెల్లిగా తనహస్త లాఘవాన్ని ప్రదర్శించటం ప్రారంభించాడు.

అతని కళా నైపుణ్య ప్రదర్శనకి దగ్గరగా వుండే రైలు పెట్టెలు — రాత్రిళ్ళు వాటిలో... లైట్లు పోవటం... జోగులు సాధువు దుస్తుల్లో — కాషాయాంబర ధారిగా వుండటంతో అతని పని నల్లేరు మీద బండిలా జోరుగా సాగిపోతోంది.

మొదట్లో ఒకటి రెండుసార్లు జోగులు అలవాటులేక, పనిలో మెళకువలు తెలియక పట్టుబడ్డాడు. అయితే పోలీసులతో లాలూచీ పడటంతో కేసు ఎప్పుడూ మేజిస్ట్రేటు ముందుకు వెళ్ళలేదు. పోలీసుల భాగం పోలీసులకు యిచ్చే ఏర్పాటు చేసుకోవటంతో అతను తీర్థయాత్ర ప్రారంభించాడు.

* * *

ముసలి ముత్తయిదువ— "ఏలా జరిగింది బాబూ?" అంటూ జోగుల్ని అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పక పోవటంతో ఆ ముసలమ్మ కాస్సేపు మౌనంగా వుండి, నిద్ర కుపక్రమించింది.

మరి కాస్సేపటికి జోగులు భుజానికి తల ఆన్చి పడిపోవటం, నిద్రలోకి జారుకుంది ముసలమ్మ.

"ముసలమ్మయినా... ముత్తయిదువే! పసుపుకొయ్యకు... ఉరితీయబడ్డ తాళ్లు ప్రేలాడుతున్నాయ్... మంగళసూత్రాలు! చాలా రోజుల తరువాత సువర్ణ యోగం!" అని ఆనందంగా జోగులు అనుకుంటూండగానే లైట్లు ఆరాయి.

అంతా గాఢ చీకటి... పాపంలా అలుముకుంది! ఆ క్షణం కోసమే ఎదురుచూస్తున్న జోగులు మెరుపులా తనపని ముగించుకుని త్వరత్వరగా జనాన్ని నెట్టుకుంటూ తలుపు వైపుకు నడిచాడు.

అప్పుడే ఏదో స్టేషను వచ్చినట్లుంది. రైలు ఆగింది. ప్లాట్‌ఫారం చిన్నది కావటంతో రైలు సగభాగం స్టేషనుకు దూరంగానే వుండిపోయింది.

ఎక్కేవాళ్ళు కంగారు కంగారుగా ఎక్కుతోంటే— దిగేవాళ్ళు అంతకంటే కంగారుగా దిగే ప్రయత్నం ప్రారంభించారు.

ఆ స్ట్రగుల్ ఫర్ ఎక్జిస్టెన్స్‌లో—ఒంటి చేతి బలం చాలక చేతి పట్టుజారి క్రింద పడ్డాడు జోగులు.

అంతే! ఆ చీకట్లో అందరూ అతనిమీద

# శిలలో స్పందన

నుంచి నడిచారు. ఆ బాధను తాళలేక "అమ్మో!" అంటూ గావుకేక పెట్టి స్పృహ కోల్పోయాడు జోగులు.

స్పృహ వచ్చాక చూస్తే జోగులు రైలు పెట్టెలో వున్నాడు. అతని ప్రక్కనే అతని తల నిమురుతూ ఆ వృద్ధ ముత్తయిదువ కూర్చొని వుంది.

జోగులుకి, ఒక్కసారి వెన్నుమీద చరిచినట్లయ్యింది.

"ఒక్క క్షణం ఆలస్యమై వుంటే... ఆ చీకట్లో పిచ్చి జనం నిన్ను తొక్కి చంపేసి వుండేవాళ్ళు బాబూ!" అంది ముసలమ్మ బాధగా.

జోగులు గుండె ఎవరో పట్టి పిండినట్లయ్యింది

గేయాలు పంపేవారు వాటితో తపాలా కార్డు జత పరచవలసి వుంటుంది. గేయాలు త్రిప్పి పంపబడవు. గేయాలు, కవితలు సాధ్యమైనంత క్లుప్తంగా వుండటం మంచిది —సం.

"ఈమె... నా ప్రాణం... ఈ వేళ నేను... అపకారం తలపెట్టింది!" అనుకున్నాడు జోగులు బాధగా.

"అమ్మా! నువ్వెక్కడికి వెళ్ళాలి?" అడిగాడు జోగులు అంత బాధలోనూ లేచి కూర్చుంటూ. అలా కూర్చుంటుండగా తల మీద వెయ్యి సమ్మెట పోట్లు వేస్తున్నట్లనిపించింది. తల తడుముకున్నాడు. తలకు కట్టు కట్టి వుంది ఏదో గుడ్డ పేలికతో.

"పాపం! యీ తలకట్టు యీ ముసలమ్మే కట్టి వుంటుంది?" అనుకున్నాడు జోగులు మళ్ళీ.

"ఎక్కడికి వెళ్ళాలమ్మా!?" జోగులు మళ్ళీ అడిగాడు.

"డెహ్రాడూన్‌కి బాబూ!" చెప్పింది ముసలమ్మ.

"డెహ్రాడూన్‌కా... ఇక్కడికి చాలా దూరమనుకుంటా... అక్కడెవరైనా వున్నారామ్మా?"— అడిగాడు జోగులు కుతూహలంగా.

"వున్నారు బాబూ! మా ఆయన!"

"ఆయన...ఏం చేస్తుంటారు?"

"ఆయన బ్రతికి వుండగా.. మిలిటరీలో పని చేస్తుండేవారు!"

"అంటే ఆయన ..!?"

"ఇప్పుడు లేడు బాబూ! ఆయన చైనా యుద్ధకాలంలో చనిపోయాడు!

"చైనా యుద్ధకాలంలోనా... ఆయన పేరు?"

"విశ్వం!"

"విశ్వమా... విశ్వం!... విశ్వం!"— గొంతు గద్గదికమౌతుండగా జోగులు ఆ పేరు... రెండు మూడు సార్లు తడబడుతూ ఉచ్ఛరించాడు.

"నీకు తెలుసా బాబూ!?"— అడిగింది ముసలమ్మ ఆతురతతో

జోగులు మౌనంగా వుండిపోయాడు.

"మా ఆయన ఎక్కడ చనిపోయాడో కాని... అలా యుద్ధంలో చనిపోయిన సైనికుల స్మృతి చిహ్నంగా డెహ్రాడూన్‌లో ఒక స్థూపం నిర్మించింది ప్రభుత్వం! అక్కడ... యుద్ధకాలంలో అమరులైన వీర సైనికులకు రిపబ్లిక్ రోజు శ్రద్ధాంజలి ఘటిస్తూ పుష్పగుచ్ఛాలు పెడతారు సైనికాధికారులు! నేను... నాలాంటి ఎందరో స్త్రీలు అక్కడకు వెళ్ళి పూలుచల్లి వస్తుంటాము! యుద్ధంలో చనిపోయినవాళ్ళు అమర వీరులౌతారంట! అలా అమరుడైన నా భర్త స్మృతి చిహ్నంగా నా మెడలో కట్టిన తాళి బొట్టు నేను తీసివేయలేదు బాబూ! నాలా... ఎందరో స్త్రీల మాంగల్యాన్ని తుడిచిపెట్టిన ఆ చైనా గుండెలమీద కసితో నేను సుమంగళిగానే పోవాలని అనుకున్నాను! వైధవ్యం శరీరానికేగాని, మనసుకి కాదుగా బాబూ!" అంది ముసలమ్మ ఉద్వేగంతో.

ఆ మాటలంటుండగా ఆమె కళ్ళల్లో నీళ్ళుబికాయి, గొంతు గద్గదికమయ్యింది.

జోగులు విచలితుడయ్యాడు.

అతనికళ్ళముందు నల్లటి చీకటి వ్యాపించినట్లయింది. తలగిర్రున తిరిగినట్లయి తాను పాతాళానికి దిగిపోతున్నట్లు అనిపించి, దిగ్గున లేచి "అమ్మా... ఇదిగో యిది తీసుకో!" అంటూండగా పెట్టెలో లైట్లు ఆరిపోయాయి.

"ఏమిటి బాబూ!" అని ముసలమ్మ అంటుండగా జోగులు పరిగెత్తుతున్న రైల్లోంచి క్రిందికి దూకాడు.